# ప్రజాశక్తి

ఆదివారం 10 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల


# తీవ్ర ఉద్రిక్తత

టైర్లు దగ్ధం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

చంద్రబాబు అరెస్టు వద్దంటూ కాన్వాయ్‌ను అడ్డుకుంటున్న మహిళ

- నంద్యాల నుంచి ఒంగోలు మీదుగా చంద్రబాబు తరలింపు
- ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు..
- చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కాన్వాయ్ అడ్డగింతలు
- ఒంగోలు, ముప్పవరంలో టిడిపి కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జి
- ఎమ్మెల్యేల అరెస్టులు.. ముఖ్య నేతల గృహ నిర్బంధాలు

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

స్కిల్ డెవలప్‌మెంట్‌లో నిధులు దారి మళ్లాయనే ఆరోపణలతో మాజీ చంద్రబాబును నంద్యాలలో అరెస్టు చేసిన పోలీసులు అక్కడ నుంచి ఒంగోలు మీదుగా విజయవాడకు తరలించారు. చంద్రబాబుకు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం నేతలు ఉదయం నుంచే ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టారు. తెల్లారే సరికి రోడ్లపైకి వచ్చారు. ప్రభుత్వంపై భగ్గుమన్నారు. పలు రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10 గంటల తర్వాత చంద్రబాబును జిల్లా నుంచి ఒంగోలు మీదుగా తరలిస్తున్నారని తెలిసి ఎక్కడికక్కడే అడ్డుకునేందుకు కార్యకర్తలు సిద్ధమయ్యారు. పోలీసులు ముందుగానే టిడిపి నేతలను గృహనిర్బంధాలు చేశారు. కార్యకర్తలను రోడ్లపైకి రాగానే అరెస్టు చేశారు. దీంతో తెలుగు దేశం కార్యకర్తలు బయటకు రావడానికే సంకోచించాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబును తలించే రూటును కూడా గోప్యంగా ఉంచారు. ముందు గుంటూరు రహదారిలో వెళతారని ప్రకటించారు. తర్వాత పొదిలి నుంచి దర్శి మీదుగా అన్నారు. హఠాత్తుగా ఒంగోలు మీదుగా జాతీయరహదారి ద్వారా తరలించారు. దారి పొడవునా కార్యకర్తలు ▶ 2లో

జె.పంగులూరు మండలం, ముప్పవరంలో రాస్తారోకో చేస్తున్న కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జి

ప్రజలకు అభివాదం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో చేస్తున్న తెలుగు మహిళలు

తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే స్వామి నిరసన

రాస్తారోకో చేస్తున్న మహిళలను లాగేస్తున్న పోలీసులు

## విద్యావిధానంలో మార్పులు రావాలి

- విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి
- మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం
- చీరాలలో జెవివి రాష్ట్ర మహాసభలు ప్రారంభం

సైన్స్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న విఠపు బాలసుబ్రమణ్యం, జెవివి నేతలు

**ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా**

విద్యార్థుల్లో చిన్నతనం నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సింది పోయి అశాస్త్రీయ భావజాలాన్ని పుంఖానుపుంఖాలుగా విద్యార్థుల మెదడులో నింపుతున్నారని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. మన నిత్యజీవనంలో సైన్స్ చాలా అవసరం అని, విద్యావిధానంలో మార్పులు రావాల్సి ఉందన్నారు. శనివారం చీరాలలో ప్రారంభమైన జనవిజ్ఞానవేదిక 17వ రాష్ట్ర మహాసభల్లో ఆయన మాట్లాడారు. పాఠ్యపుస్తకంలోని సిలబస్ నుంచి డార్విన్ జీవ పరిణామ వాదాన్ని తొలగించడం ద్వారా భావి విద్యార్థులు జీవ పరిణామ క్రమం తెలియకుండా సృష్టి వాదాన్ని నమ్మే విధంగా తయారు చేయాలనుకోవడం పాలకుల సంకల్పమన్నారు. విద్యాలయాల్లో హేతు విరుద్ధమైన వాస్తు జ్యోతిష్యం, భూత వైద్యం లాంటి శాస్త్రాలను అధికారికంగా బోధిస్తూ వాటిలో మాస్టర్ డిగ్రీ ప్రధానం చేయడం ద్వారా ప్రభుత్వమే అశాస్త్రీయ ధోరణులను ప్రజల్లో చొప్పించడానికి ప్రయత్నిస్తోందన్నారు. కార్పొరేట్ విద్యా విధానం వల్ల విద్యారంగంలో ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఆత్మహత్యలకు గల కారణాలను శాస్త్రీయంగా గుర్తించకుండా వసతిగృహాల్లో స్ప్రింగ్‌ఫ్యాన్‌లను ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జనవిజ్ఞాన వేదిక పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. నిజాలను నిర్భయంగా చెప్పేలా నేటి యువతను తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. నేడు పేదరికంలోకి నెట్టబడుతున్న వారిలో 38 శాతం మంది ఆరోగ్యం కోసం అత్యధికంగా ఖర్చు చేసి.. అప్పులపాలై.. పేదరికంలోకి వెళుతున్నారని తెలిపారు. ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ జాతీయ సహాయ కార్యదర్శి విజి గోపీనాథన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చిల్డ్రన్ సైన్స్ ఫెస్టివల్స్ నిర్వహించడం ద్వారా పిల్లల్లో ఆధునిక విజ్ఞానాన్ని పెంచుతున్నట్లు చెప్పారు. చెకుముకి ద్వారా విద్యార్థులు సైన్స్‌పరంగా విజ్ఞానాన్ని పొందుతున్నారని తెలిపారు. తాము కేరళలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించే కార్యక్రమాలు కూడా చేస్తున్నామన్నారు. చెత్త నుంచి పునరుత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ మానవ శ్రమ ద్వారా వచ్చిన శక్తి సైన్స్ అన్నారు. నేడు మానవ విజ్ఞాన శాస్త్రంపై దాడి జరుగుతోందన్నారు. శాస్త్రంపై ▶ 2లో

## 14 రోజులు..300 కిలోమీటర్లు..

- నేటి నుంచి సిపిఎం పోరుబాట పాదయాత్ర
- ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని డిమాండ్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

**ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించి, జిల్లా అభివద్ధికి రూ.పది వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట పాదయాత్ర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 10 నుండి 23వ తేదీ వరకు 14 రోజులు పాటు 300 కిలోమీటర్లు పాదయాత్ర సాగనుంది. దొనకొండలో ప్రారంభం కానున్న పోరుబాట పాదయాత్రను సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ప్రారంభించనున్నారు.**

ప్రకాశం జిల్లా ఏర్పడి 53 ఏళ్లు కావస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడి చందంగా ఉందని, ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చాలని డిమాండ్ ఉన్నా జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.పది వేల కోట్ల రూపాయలు ప్యాకేజీని ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. జిల్లాలో సరైన పరిశ్రమలు లేక నిరుద్యోగులు ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారు. ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్, వాన్‌పిక్ భూములలో పరిశ్రమలు, ప్రకటించిన ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వెజిటబుల్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాల్సి ఉంది. వలసలు నివారించాలి. కొత్తపట్నం హార్బర్‌ను నిర్మించాలి. ఒంగోలు డెయిరీని అమూల్ సంస్థకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహణ బాధ్యత తీసుకోవాలి. సంక్షోభంలో ఉన్న గ్రానైట్, పలకల పరిశ్రమను కాపాడాలని కార్మికులకు ఉపాధి కల్పలన కల్పించాల్సి అవసరముంది. పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టు పనులను సత్వరమే పూర్తి చేసి ఈ రబీ సీజన్ కు నీరు అందించాలని, ప్రాజెక్టుకు నికర జలాలు కేటాయించాలని, నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ చెల్లించాలని సిపిఎం పాదయాత్రలో డిమాండ్ చేస్తోంది. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేసి ఈ సీజన్‌లోనే ప్రారంభించాలి. నిలిచిపోయిన సంగమేశ్వరం పాలేటిపల్లి రిజర్వాయర్ల పనులు ప్రారంభించాలి. జిల్లాలోని లిఫ్ట్ ఇరిగేషన్‌లు, చెక్‌డ్యామ్‌లు, చెరువులు ఇతర నీటి వనరులను అభివృద్ధి ▶ 2లో

కంభం చెరువును పరిశీలిస్తున్న డిఎస్‌పి వీరరాఘవరెడ్డి

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్‌పి వీరరాఘవరెడ్డి

**ప్రజాశక్తి-కంభం రూరల్**

జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ ఆదేశాల మేరకు మార్కాపూర్ డీఎస్పీ వీర రాఘవ రెడ్డి వినాయక చవితి పండుగ సందర్భంగా కంభంలోని నిమజ్జనం జరుగు ప్రదేశమైన కంభం చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జనం ఉద్దేశించి పలు సూచనలు తెలిపారు. నిమజ్జనం జరుగు సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కంభం సిఐ ఎం రాజేష్ కుమార్, కంభం ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు, బెస్తవారిపేట ఎస్ఐ బి నరసింహారావు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాలతోనే ఉద్యోగాల సాధన...

**ప్రజాశక్తి-టంగుటూరు**

విద్యార్థులు తమ వత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత ఉద్యోగాల సాధనకు కషి చేయాలని ఇంటర్ ప్రెన్యూర్, స్టార్టప్ ఇవాంజిలిస్ట్ అండ్ క్రాస్ బోర్డర్ ఫౌండర్ పేరిచర్ల సుబ్బరాజు, కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యత సాధించాలని, అందుకు అవసరమైన అన్ని సదుపాయాలు పేస్ కళాశాలలో పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా వారి నమ్మకానికి అనుగుణంగా పేస్ కళాశాలలో ఉత్తమ విద్య, ఉన్నత ఉద్యోగాలను పేస్ విద్యార్థులు సాధించేలా కళాశాల యజమాన్యం, అధ్యాపక సిబ్బంది కృషి చేస్తారని మద్దిశెట్టి శ్రీధర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జివికే మూర్తి, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ డీన్‌కే రూపఆకాష్, ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విభాగాధిపతి ఎం రవీంద్ర, స్టూడెంట్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు, ఎఒ ఎం రమణబాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మద్దిశెట్టి శ్రీధర్

# తీవ్ర ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

నిరసనలు తెలిపారు. పోలీసులు భారీగా మోహరించారు. పశ్చిమాన పలుచోట్ల నిరసనలు తెలిపారు. ఒంగోలు, అద్దంకి నియోజవర్గాల్లో మాత్రం చంద్రబాబును తరలించే కాన్వాయ్‌ను కార్యకర్తలు అడ్డుకోగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. కార్యకర్తలపై లాఠీలు విరుచుకుపడ్డాయి. పేర్నమిట్ట సమీపంలో ఒంగోలుకు చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున మోహరించారు. చంద్రబాబు కాన్వాయ్ రాగానే అడ్డుకున్నారు. సిఎం జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మహిళలు చంద్రబాబు వాహనంకు అడ్డుపడి.. నిరసనలు తెలిపారు. కొందరు వాహనం ముందు రోడ్డుపై భైఠాయించారు. పోలీసులు వారిని లాగేశారు. లాఠీఛార్జి చేసి తరిమారు. ఉద్రిక్తతల నడుమ పోలీసులు ఆయన్ను తరలించారు. పేర్నమిట్ట వద్ద సుమారు 15 నిమిషాల పాటు ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెద్ద సంఖ్యలో కాన్వాయ్‌లోనే ఉన్న పోలీసులు లాఠీఛార్జి చేసుకుంటూ చంద్రబాబు వాహనాన్ని ముందుకు తీసుకుపోయారు. అక్కడ నుంచి ఫ్లైవోవర్ బ్రిడ్జి వద్దకు రాగానే అక్కడా కార్యకర్తలే నినాదాలు చేసుకుంటూ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. టిడిపి కార్యకర్త ఆళ్ల హరికృష్ణ కాన్వాయ్‌కు అడ్డుపడ్డారు. పోలీసులు ఇక్కడా లాఠీఛార్జి చేశారు. గుండ్లాపల్లి వద్ద ముండ్లమూరు, తాళ్లూరు మండలాల నేతలు నిరసన తెలిపారు. ఇక అద్దంకి నియోజకవర్గంలోనూ అడ్డగింత కార్యక్రమాలు జరిగాయి. జేపంగులూరు మండలం ముప్పవరం వద్ద జాతీయ రహదారిపై పెద్దసంఖ్యలో టిడిపి కార్యకర్తలు చేరుకొని కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. రోడ్లపై టైర్లను దగ్ధం చేశారు. చంద్రబాబును తరలించే వాహనాన్ని అడ్డుకున్నారు. ఇక్కడా పోలీసులు లాఠీఛార్జి చేశారు. కార్యకర్తలపై విచక్షణారహితంగా లాఠీలు ఝుళిపించారు. ఇక్కడ పదినిమిషాలు పైగానే కాన్వాయ్ నిలిచింది. మార్టూరు వద్ద ఉదయాన్నే ఆందోళన చేపట్టిన కార్యకర్తలు నేతలను అరెస్టు చేశారు. ఇక కొండపి ఎమ్మెల్యే వీరాంజనేయస్వామిని నాయుడుపాలెంలో గృహనిర్బంధం చేశారు. ఆయన అక్కడే నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పోలీసులు ఎక్కడికక్కడే నేతలను కదలకుండా చేశారు. హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్ జిల్లాకు చేరుకునేందుకు విమానంలో గన్నవరం వచ్చారు. అక్కడే వారిని అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీని, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్‌ను ఒంగోలులో గృహనిర్బంధం చేశారు. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కూడా ఇదే పరిస్థితి. గిద్దలూరు ఇన్‌ఛార్జి అశోక్‌రెడ్డిని గృహనిర్బంధంలో ఉంచారు. జిల్లాలో ఉన్న నేతలందరూ బయటకు రాకుండా చేశారు. ఇక కార్యకర్తలే ఆందోళనలు చేపట్టారు. ఒంగోలులో నిరసన ర్యాలీలు చేపట్టారు. రోడ్లపై పలుచోట్ల టైర్లు దగ్ధం చేశారు. జాతీయ రహదారిపై కాసేపు బైటాయించారు. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. జిల్లాలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

# విద్యావిధానంలో మార్పులు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్న దాడిని మనం ఖండించాలన్నారు. సెక్యులర్ భావాలకు విరుద్ధంగా చంద్రునిపై విక్రమ్ ల్యాండర్ తాకిన ప్రదేశానికి శివశక్తి అని నామకరణం చేయడం ఆక్షేపణీయమన్నారు. జనవిజ్ఞానవేదిక సభలో కళాదీపిక, శత దేశభక్తి గేయాలు, పిల్లల ప్రశ్నలు–సైన్స్ సమాధానాలు అనే పుస్తకాలను నేతలు ఆవిష్కరించారు. జనవిజ్ఞానవేదిక ఆహ్వాన సంఘ అధ్యక్షులు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు స్వాగతోపన్యాసం చేశారు. జెవివి నేత రాజశేఖర్ రాహుల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జనవిజ్ఞానవేదిక నేతలు గోపాలన్ శివన్నారాయణ, తెలంగాణా జెవివి అధ్యక్ష, కార్యదర్శులు కోయ వెంకటేశ్వరరావు, శ్రీనాథ్, జెవివి ఎపి ప్రధాన కార్యదర్శి మురళీధర్, కుర్రా రామారావు ప్రసంగించారు.

# 14 రోజులు..300 కిలోమీటర్లు..

(మొదటిపేజీ తరువాయి)

చేసి రైతులకు సాగు నీరు అందించాలని సిపిఎం కోరుతోంది. జిల్లాలోని అనేక సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కార మార్గానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కషి చేయాలని లేకుంటే, జిల్లావ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని సిపిఎం నేతలు హెచ్చరిస్తున్నారు. సిపిఎం పోరుబాట పాదయాత్రలో జిల్లా ప్రజానీకం, మేధావులు, అభివృద్ధి కాముకులు, అన్ని తరగతుల ప్రజలు సహాయ సహకారాలు అందించి పాదయాత్రలో పాల్గొనాలని సిపిఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

## బాపట్ల డిఆర్‌ఒగా మూర్తి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారిగా ఎవియన్‌ఎస్.మూర్తి శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఏలూరు డిఆర్‌ఒగా పనిచేస్తున్న మూర్తి బదిలీపై బాపట్ల వచ్చారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తహశీల్దార్‌గా, ఆర్‌డిఒగా పనిచేసిన మూర్తి రాజధాని సిసిఎల్‌ఎగా కూడా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటివరకు డిఆర్‌ఒగా పనిచేసిన కె.లక్ష్మి శివజ్యోతి నెల్లూరుకు బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో మూర్తి బాధ్యతలు చేపట్టారు.

ఎవిఎన్‌ఎస్ మూర్తి

## రాజీ మార్గమే రాజమార్గం

**ప్రజాశక్తి-దరిశి**

కక్షిదారులు రాజీ చేసుకోడమే రాజమార్గమని దరిశి జూనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి సరస్వతి అన్నారు. శనివారం జాతీయ లోకాదలత్ సందర్భంగా స్థానిక కోర్టులో జాతీయ లోకాదలత్ నిర్వహించారు. చిన్నచిన్న ఆవేశాలకు లోనై తగాదాలు జరిగినప్పుడు వాటిని రాజీ చేసుకుంటే రాజమార్గమని జూనియర్ సివిల్‌జడ్జి సరస్వతి పేర్కొన్నారు. కక్షిదారులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో తగాదాలు జరగడం సహజమని, ప్రతి ఒక్కరూ ఆలోచించి వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలు కేసులు పరిష్కరించారు. సెకండ్ క్లాస్ న్యాయమూర్తి బొటుకు గంగాధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయనాదులు చెన్నకేశవులు, ఆదినారాయణ, కక్షిదారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, RENTACHITALA SUBRAMANYAM S/o RENTACHITALA SREERAMA MURTHY, R/o. D.no: 56-1-56, Pothurajupalem, ongole, prakasam District, AP. Have Changed my name to RENTACHINTHALA SUBRAHMANYAM. Hereafter my name is known as RENTACHINTHALA SUBRAHMANYAM.

**CHANGE OF NAME**

I, KOLAGANI DHANUMJAYUDU, S/o. KOLAGANI RAMARAO, D.no: 2/108, Pedanandipadu, Guntur District, Andhra Pradesh Have Changed my name to KOLAGANI DHANUNJAYA. Hereafter my name is known as KOLAGANI DHANUNJAYA.

**దస్తావేజులు పోయినవి**

ప్రకాశం జిల్లా కనిగిరి మున్సిపాలిటీ కొత్తపేట ఎనిమిదవ వార్డు గాజుల మస్తాన్ బజార్లోని డోర్ నెంబర్ 8 -142 లో నివాసం ఉంటున్న సాని కొమ్ము గోపాల్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి అనే నేను కనిగిరి పట్టణంలోని వైయస్సార్ రోడ్ లో నాకు గల కాంప్లెక్స్ కు టూ వీలర్ మీద వెళ్తుండగా మార్గమధ్యంలో టు వీలర్ కవర్లో పెట్టిన 4537/ 2007 నెంబరు గల నా పొలం తాలూకు దస్తావేజులు మరియు నాకు చొప్పరం రోశయ్య కుమారుడు చెంచు సుబ్బారావు రాయించి ఇచ్చిన స్టాంపు నెంబర్ 35 ఏపి 376466 ఒరిజినల్ ఓడంబడిక పత్రము ఇంకను కొన్ని విలువైన పత్రాలు పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు

**సానికొమ్ము గోపాల్‌రెడ్డి** తండ్రి మల్లారెడ్డి,
కొత్తపేట, 8వ వార్డు, గాజుల మస్తాన్ బజార్, కనిగిరి మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా.
మొబైల్ నెంబర్ : 9705486666

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.NO 473/2021**

గర్రె రంగస్వామి ..వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ ..ప్రతివాది

**To,**
**ప్రతివాది చిరునామా**
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 11-09-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 11-09-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 11-09-2023 ఇట్లు
**కాకునూరి హిమశేఖరరెడ్డి,**
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

**దావా సమను**

**మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S 85/2023**

Between:-
ముప్పల వెంకటేశ్వర్లు ..... వాది
V/s
ముప్పల సుబ్రహ్మణ్యం ...... ప్రతివాది
To,
ముప్పల సుబ్రహ్మణ్యం S/o ఆంజనేయులు
Door No 12- 31, పర్చూరు (PARCHUR DMC)

పై నెంబరు దావాలోని వాది, మీపై పర్చూరు కోర్టులో ప్రో నోటు బాకీ రాబట్టు కొను నిమిత్తం దావాదాఖలు చేయగా, మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపినను జారీ కానందున, శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది15-09-2023నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు ది: 15-09-2023న ఉదయం 10-30 నిలకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
**కొల్లా నరేంద్ర కుమార్**
వాది తరపు న్యాయవాది, పర్చూరు
Cell :-94406 38201.

**జనరల్ నోటీస్**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.NO.12/2017**

తానికొండ హరివర్ధిని .... వాది
వర్సెస్
దామచర్ల నరసింహారావు (డైడ్) మరియు ఇతరులు
.... ప్రతివాదులు

**To**
చెన్నారెడ్డి శ్రీలత,భర్త రాజా
ముప్పరాజు వారి పాలెం గ్రామం,
కొండపి మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు 3వ ప్రతివాది అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్ లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది : 06-10-2023 నకు వాయిదా అయి ఉన్నది ఆ రోజు ఉదయం 10:30 గం.లకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావాలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**ఒంగోలు**
తేది: 09-09-2023
**రావూరి శ్రీదేవి**
వాది తరపున న్యాయవాది,
ఒంగోలు.

**జనరల్ నోటీసు**

**మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EP.No. 105/2021**
**O.S.No. 4/2018**

నల్లమల్లి శ్రీలత ..... డిక్రి హోల్డర్ /వాది
వర్సెస్
దామచర్ల కోటేశ్వరమ్మ (డైడ్) మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**To**
చెన్నారెడ్డి శ్రీలత (3rd JDR),
భర్త రాజా,C/o చెన్నారెడ్డి నరసింహారావు,
ముప్పరాజువారి పాలెం గ్రామం,
కొండపి మండలం,ప్రకాశం జిల్లా..

పై నెంబరులో గల ఎగ్జిక్యూషన్ పిటీషన్ లో మీ నోటీసు నిమిత్తం ఎన్నిసార్లు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టువారు ప్రజాశక్తి పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసి మీరుగాని, మీ తరపు న్యాయవాది గాని తేది: 12-10-2023 న వాయిదా అయి యున్నది ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల ఆక్షేపణలు లేవని భావించి కోర్టువారు పై తెలిపిన ఎగ్జిక్యూషన్ పిటిషన్లో మీ పరోక్షమున తీర్పు చెప్పెదరని ఇందుమూలంగా మీకు కోర్టు వారి ఉ త్తర్వుల మేరకు తెలియపరచటమైనది.

**ఒంగోలు**
తేది : 09-09-2023 ఇట్లు
**పంగులూరి గోవిందయ్య,**
వాది తరపున న్యాయవాది,
ఒంగోలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ మోహన్‌రెడ్డి

## నేత్రదానంపై అవగాహన

**ప్రజాశక్తి - గిద్దలూరు**

పట్టణంలోని రాజు పారామెడికల్ కాలేజిలో 38వ నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కంటి వైద్యనిపుణులు డా.జి.కె మోహన్ రెడ్డి మాట్లాడారు.రాజు పారామెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ ఒక వ్యక్తి నేత్రదానం వలన ఇద్దరు వ్యక్తులకు కంటి చూపును ప్రసాదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేసీ వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

స్థానిక కాపు కళ్యాణ మండపంలో సెప్టెంబర్ తొమ్మిది నుంచి 15 వరకు జరిగే జేసీ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరంలో 200 మంది వైద్యసేవలందుకున్నారు. వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జేసీ వారోత్సవాల సభలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ ప్రకాష్‌బాబు, నైనాల రామకృష్ణ, అపెక్స్ శివకోటిరెడ్డి, శేఖర్‌బాబు, నల్లూరి జయప్రకాష్, ఏడుకొండలు అతిథులుగా మాట్లాడారు. జెసిఐ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఈ వారం రోజులు పాటు వివిధ సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం పివిఆర్ గ్రౌండ్స్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ వారం పాటు జేసీ వారోత్సవాల ఛైర్మన్‌గా జాహ్నవి కళాశాల డైరెక్టర్ జనార్థన్ వ్యవహరించనున్నారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాల్యాద్రినాయుడు, ఆంధ్ర శ్రీను, సోమినేని సురేష్, ఆత్మకూరి బ్రహ్మయ్య, దాది ఆంజనేయులు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## శీలం రాము పాదయాత్ర ప్రారంభం

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

వైసీపీ యువజన విభాగం మండల అధ్యక్షులు శీలం రాము చెప్పట్టిన పాదయాత్ర శనివారం ప్రారంభమైంది. పాత శింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నుంచి శ్రీశైలం వరకు జరుగుతున్న ఈ పాదయాత్రను పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, ఒంగోలు నగర కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాత, ఉడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి అయినాబత్తిన ఘనశ్యాం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ పొడపాటి అరుణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఊపి పాదయాత్రను ప్రారంభించారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినందుకు, 2024లో ముఖ్యమంత్రి కావాలని ఈ పాదయాత్ర సాగుతుందని దీని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కా కిరణ్‌కుమార్, రాపూరి ప్రభావతి, చామల ఉదయశంకర్‌రెడ్డి, చీమట శ్రీను, చొప్పర వెంకన్న, తంభు సుబ్బులమ్మ తదితరులు ఉన్నారు.

జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

# లోక్ అదాలత్‌లో 658 కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

జిల్లా కోర్టు సుముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 658 కేసులు పరిష్కరించినట్లు మార్కాపురం మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, ఏడోవ అదనపు జిల్లా జడ్జి టి రాజవెంకటాద్రి తెలిపారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ కుదుర్చుకొని సత్వర న్యాయం పొందవచ్చని అన్నారు. కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల విలువైన సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి పి.సత్యవాణి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి దేవేందర్‌రెడ్డి, రెండవ తరగతి మేజిస్ట్రేట్ శాంతకుమారి ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ముందుగా కక్షిదారులకు న్యాయ విజ్ఞానా సదస్సు నిర్వహించారు. తదుపరి జరిగిన జాతీయ లోకదాలత్‌లో సివిల్ కేసులు 26లకు రాజీ కుదరగా పరిష్కర మొత్తం రూ.1,21,14,618, అలాగే క్రిమినల్ ఐపీసీ కేసులు 65, ఎంసీ కేసులు 2, రాజీ కుదరగా పరిష్కర మొత్తం రూ.5,00,000, గృహ హింస కేసు 1, ఎస్‌టిసి కేసులు 565, మొత్తం 658 కేసులు పరిష్కరించామన్నారు. మార్కాపురం ఈ లోకదాలత్‌ను 2 బెంచిలుగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదే విధంగా ప్రొసిడింగ్ అధికారులుగా న్యాయవాదులు బి కాశయ్య, షేక్ కరిమున్నిసా బేగం బెంచి మెంబర్లుగా వ్యవహరించి ఈ కేసులను పరిష్కరించారన్నారు.

లోక్ అదాలత్‌లో జూనియర్ సివిల్ జడ్జి బి. దేవేందర్‌రెడ్డి

# ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## ఒంగోలులో ఎంఆర్‌పిఎస్ దీక్షలు ప్రారంభం

దీక్షల్లో కూర్చొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిజెపి ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ, ఉప కులాలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా అత్యవసరంగా ఈనెల 18 నుంచి 22 వరకు జరుగుతున్న పార్లమెంటు సమావేశంలోని ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు ఇచ్చినమాట నిలుపుకోవాలన్నారు. లేకపోతే రాబోయే 2024 లో జరిగే ఎన్నికలలో బిజెపి పార్టీకి మాదిగలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఆదిమూలపు సురేష్‌మాదిగ మాట్లాడుతూ కేంద్రంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రికి లేఖ రాయడంతో పాటు ప్రైవేట్ బిల్లు ప్రవేశ పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు పందిటి కాశీరావు, పి సుప్రజ, బూదాల సురేష్, వేల్పుల సురేష్, అనపర్తి సిద్దయ్య, అనపర్తి సంతోష్, గద్దె పున్నయ్య, అభిషేక్, విష్ణు, శేషయ్య ఈశ్వరయ్య, కావ్య, బాబు, యోహాన్, కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ప్రజాధనాన్ని దోచుకున్నందుకే చంద్రబాబు అరెస్టు

- ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకున్నందుకే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సిఐడి పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని దానికి ఎవరు అతీతులు కారని ఎమ్మెల్యే కేపీ నాగర్జునరెడ్డి తెలిపారు. పట్టణంలోని చెన్నకేశవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అభివద్ధి పేరుతో నాటి రాష్ట్ర ప్రభుత్వం ఇతర దేశానికి చెందిన సిమెన్ కంపెనీతో రూ.3.5కోట్లతో ఎంఒయు కుదుర్చుకుందని అన్నారు. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న అ కంపెనీ ప్రతినిధులు ఈ ఒప్పందంతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. అక్రమంగా ఒప్పందం చేసుకొని దాదాపుగా రూ.3.3 కోట్లకు పైగా నిధులను ప్రభుత్వ ఖజానా నుంచి అప్పనంగా, అక్రమంగా సిమెన్ కంపెనీ పేరుతో ఉన్న బోగస్ వ్యక్తులకు సంస్థకు చెల్లించారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారని అందుకు ఉదాహరనే ఈ కుంభకోణమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ, శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ దారివేముల హర్షితబాబి, దూదేకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతూన్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

# స్థలం కేటాయించినందుకు ఎమ్మెల్యేకు ఘన సన్మానం...

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

పట్టణంలో ఎస్సీ, బీసీల సామాజిక భవనాలకు స్థలం కేటాయించిన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డిని ఆయా సామాజిక వర్గానికి చెందిన నాయకులు స్థానిక తర్లుపాడు రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మార్కాపురం పట్టణానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సామాజిక భవనానికి స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అధ్వర్యంలో వినతిపత్రం అందజేయటంతో సామాజిక భవనానికి స్థలాన్ని మంజూరు చేయించినందుకు ఎస్సీ సామాజిక వర్గం తరుపు నుంచి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. బిసి నాయకులు పిఎల్‌పి యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని పులుసుబ్బయ్య కాలనీలో 1300 గజాల స్థలాన్ని, రూ.50లక్షల నిధులను నిర్మాణానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కేపీ నగర్జున్ రెడ్డికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపాల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణా, ఎస్సీ సెల్ నాయకులు దారువేముల బాబి, ఉత్తమ్‌కుమార్, భూదాల సతీష్, కుర్రాటి చెన్నకేశవులు, శ్రీను, వంశి, బీసీ నాయకులు స్వామి గౌడ్, నల్లబోతుల అచ్చయ్య, వెంకటేశ్వర్లు యాదవ్ తదితరుల పాల్గొన్నారు.

మంచినీటి మోటార్‌ను ప్రారంభిస్తున్న కాంట్రాక్టర్

## సొంత నిధులతో మంచినీటి బోరు

**ప్రజాశక్తి-తర్లుపాడు**

మండలంలోని గానుగపెంట గ్రామంలో నీటి ఎద్దడితో సతమతమవుతున్న ఆ గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించేందుకు మండలంలోని పోతలపాడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గాయం శ్రీనివాసరెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సమస్యపై గ్రామస్తులు ఆయనను సంప్రదించగా సుమారు రూ.1.60లక్షల రూపాయల నిధులతో నూతనంగా బోరు వేయించి శనివారం ప్రారంభించారు. దీంతో ఆ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారమైంది. తమ విజ్ఞప్తిని మన్నించి ఉచితంగా బోరు నిర్మాణం చేపట్టిన గాయం శ్రీనివాసరెడ్డిని ఆ గ్రామ ప్రజలు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

**ప్రజాశక్తి-పొదిలి**

మండలంలోని పోతవరం దగ్గర లారీ స్కూటర్‌ను ఢీకొట్టిన సంఘటనలో ఓ పాస్టర్ తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. మండలంలోని రాములవీడు గ్రామానికి చెందిన పల్లపోగు ఏసేబు(50) పాస్టర్‌గా పనిచేస్తూ గ్రామాలలో పెళ్లిసంబంధాలు మాట్లాడేవాడు. శనివారం స్కూటీపై కంభాలపాడు వైపుగా ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తలకు తీవ్ర గాయం కావడంతో బాగా రక్తస్రావం జరిగింది. సంఘటన జరిగిన వెంటనే 108కు సమాచారం అందించినా అది రావడం ఆలస్యం కావడంతో క్షతగాత్రుడు అక్కడిక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఏసేబుకు రెండు వివాహాలు కాగా మొదటి భార్య చనిపోయింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు ఏసేబు(ఫైల్)

## ప్రజల ఆరోగ్య పరిస్థితులపై సమగ్ర సర్వే

**ప్రజాశక్తి-కొతపట్నం**

కొత్తపట్నం మండలం ఈతముక్కల ఆరోగ్య కేంద్రం పరిధిలోని గమండ్లపాలెం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించారు. సర్వే యొక్క స్థితిగతులను పరిశీలించడానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రాజలక్ష్మి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో స్వయంగా సర్వే జరిగే గృహాలను పరిశీలించి గృహస్తులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం దీని ముఖ్య ఉద్దేశమని ఆమె తెలియజేశారు. ఈ సర్వే కార్యక్రమంలో ఏఎన్ఎం అండ్ సి హెచ్ ఓ, ఆశా వర్కర్స్ కలిసి సర్వే చేయాలని, ఇంటి దగ్గరే రోగులకు అవసరమైన పరీక్షలు చేసి అక్కడ నయం కానీ వ్యాధులను మండల స్థాయిలో జరిగే హెల్త్ క్యాంప్ దగ్గరకు చూపించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ సర్వే చేసే వైద్య బందానికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ డి వెంకటేష్ ఈతముక్కల ఆరోగ్య కేంద్రం సిబ్బంది , గ్రామ విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహస్తులతో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మీ

మాట్లాడుతున్న కరణం వెంకటేష్

## చట్టం ముందు అందరూ సమానమే

**ప్రజాశక్తి - చీరాల**

చట్టానికి ఎవరూ అతీతులు కాదని, అందరూ సమానులే అని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. చట్టం ఎవరి చుట్టం కాదని అన్నారు. తమ పార్టీ అధినేత సిఎం జగన్ మోహన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్న తామంతా కట్టుబడి ఉంటామని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై టిడిపి శ్రేణులు చేస్తున్న వాక్యాలను ఖండించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీములో జరిగిన అవినీతి కేసులో మాజీ సీఎం చంద్రబాబుకు సంబంధించి అన్ని ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని అన్నారు. చట్టాన్ని అందరూ గౌరవించాల్సిందేనని అన్నారు. టిడిపి శ్రేణులు రాష్ట్రంలో శాంతిబద్రతలకు విఘాతం కలిగిస్తుందన్నారు. ప్రజలు సమన్వయంతో వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ శిఖాకొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్రు బాబ్జీ, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాపట్ల తీరంలో ఒరిస్సా యువకుడిని కాపాడిన పోలీసులు

## ఒరిస్సా వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ప్రజాశక్తి - బాపట్ల రూరల్**

బాపట్ల సముద్ర తీరంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు యత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికి జాలర్లు ఇచ్చిన సమాచారంతో సూర్యలంక అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది ఆ వ్యక్తిని కాపాడారు. మండలంలోని రామాచంద్రాపురం బీచ్ నందు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో స్థానిక జాలర్లు అతడిని గమనించి సూర్యలంక అవుట్ పోస్టు పోలీస్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అవుట్ పోస్టు విధులలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఎం పోతురాజు వెంటనే స్పందించి రామాచంద్రాపురం బీచ్‌కు చేరుకున్నారు. ఆ ప్రదేశంలో ఒక వ్యక్తి సముద్రంలో లోతుకు వెళుతుండడం గమనించి ఒడ్డుకు రావలసిందిగా హెచ్చరించారు. అతడు పట్టించుకోకుండా సముద్రంలోకి వెళుతుండడంతో స్థానిక జాలర్ల సహకారంతో హెడ్ కానిస్టేబుల్ పోతురాజు అతడిని కాపాడి, ఒడ్డుకు తీసుకొని వచ్చి విచారించారు. అతడి పేరు సురేంద్ర ఎమరాన్ అని, ఒరిస్సా రాష్ట్రమని, ప్రస్తుతం విజయవాడలో ఒక ప్రవేటు కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిపాడు. అంతట పోలీస్ సిబ్బంది అతడికి కౌన్సిలింగ్ నిర్వహించి పంపి వేశారు.

## 'తప్పు చేస్తే శిక్ష తప్పదు..'

**ప్రజాశక్తి - పర్చూరు**

తప్పు చేసిన వారు ఎంత పెద్ద వారైనా శిక్షపడక తప్పదని బాపట్ల జిల్లా మైనారిటి సెల్ కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబు హస్తం ఉందని సిఐడి నిరూపించిందన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన శనివారం మాట్లాడారు. ఈ స్కాంలో గంటా శ్రీనివాసరావు కుమారుడితో పాటు అచ్చం నాయుడి హస్తం కూడ ఉందని ఆరోపించారు. సమావేశంలో అడపా సుధాకర్ రెడ్డి, మైలా చిన్న నాగేశ్వరరావు, కోటా శ్రీనివాసరావు, తులసి నాగమణి, పఠాన్ కాలేష వలి, గాదే సురేష్, పి ప్రకాష్, వొగ్గిశెట్టి ప్రసాద్, దండా చౌదరి, ఎర్రాకుల తిరుమలేశ్వర్రావు, చిన్ని, జంగా అనిల్, వెంకట్రావు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనల హోరు

- ముప్పవరం జాతీయ రహదారిపై బాబు కాన్వాయ్ అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు
- టిడిపి కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జి
- టిడిపి నేతల గృహనిర్బంధం
- జిల్లా వ్యాప్తంగా పోలీసు పహారా

**ప్రజాశక్తి - పంగులూరు**

టిడిపి అధినేత చంద్రబాబును పోలీసులు అరెస్టు చేసి తీసుకెళుతున్న కాన్వాయ్‌ని ముప్పవరం వద్ద జాతీయ రహదారిపై టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ సంఘటనలో పంగులూరు గ్రామానికి చెందిన వీరాంజనేయులు అనే టిడిపి కార్యకర్తకు తల పగిలింది. నంద్యాలలో అరెస్ట్ చేసిన పోలీసులు ఒంగోలు వైపు నుండి ముప్పవరం మీదుగా విజయవాడ తీసుకెళ్తారని తెలుసుకున్న కార్యకర్తలు ముప్పవరం సమీపంలోని టిడిపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. చంద్రబాబును తీసుకెళుతున్న కాన్వాయి దగ్గరికి రావడంతో కార్యకర్తలు కాన్వాయ్‌కి అడ్డుగా నిలబడి జై చంద్రబాబు, జై జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సమయంలో పోలీసులు, కార్యకర్తలకు వాగ్వాదం జరిగింది. ఒక దశలో పోలీసులపై కార్యకర్తలు ఎదురు తిరగడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. కార్యకర్తలను చెల్లాచెదురు చేశారు. పోలీసుల లాఠీలకు కార్యకర్తలు పరుగులు తీశారు.

**కారంచేడు :** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఏఎంసి చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. ముందుగానే పోలీసులు టిడిపి కార్యాలయం ముందు మొహరించారు. ఆందోళనకు సిద్ధమైన టిడిపి కార్యకర్తలను అడ్డుకున్నారు. సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నం చేశారు. దిష్టిబొమ్మను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉదయాన్నే స్థానిక కాల్వ సెంటర్లో ఆందోళనకు బైఠాయించిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీహరిని స్వర్ణ గ్రామంలో గృహ నిర్బంధం చేశారు.

**కొల్లూరు :** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, ఎన్టీఆర్, జగజ్జీవన్‌రావు విగ్రహాలకి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. బస్టాండ్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మైనేని మురళీకృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కొద్దసేపటి తరువాత మురళీకృష్ణను విడుదల చేశారు.

**భట్టిప్రోలు :** మండలంలోని వెల్లటూరు, భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్లలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ధర్నా చేశారు. ధర్నా చేస్తున్న ఆందోళన కారులను పోలీసులు నిర్బంధించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, టిడిపి మండల మాజీ కార్యదర్శి వై కరుణ శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కుక్కల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కనపర్తి సుందర్రావులను గృహనిర్బంధం చేశారు. ఉదయం నుండి పోలీస్ స్టేషన్లోనే నిర్బంధించటంతో మధ్యాహ్న సమయానికి బీపీ, షుగర్ ఉన్నవాళ్లు తక్షణమే తాము భోజనం చేయాలని, తమను విడిచి పెట్టండి అంటూ వేమూరు సీఐ వెంకటేశ్వర వద్ద వాపోయారు. దీంతో పోలీసులు, నాయకులు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో బిపి, షుగర్ ఉన్న వారిని పూచికపై విడిచిపెట్టారు. మిగిలిన వారికి భోజన ఏర్పాటు చేశారు. టిడిపి మండల కన్వీనర్ వాకా శేషుబాబు, జగన్నాధరావు, ఎడ్ల జయశీలరావు, సిరాజుద్దీన్, కంభం సుధీర్, అనగానే ఏడుకొండలు అరెస్టు అయ్యారు.

**సంతమాగులూరు :** పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్ నందు శనివారం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అని, సైకో పోవాలి సైకిల్ రావాలని నినాదాలు చేశారు. అనంతరం సిఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. టిడిపి నాయకులు చేవూరి వాసురెడ్డి, గాడిపర్తి రామకృష్ణ, కొనికి గోవిందమ్మను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్‌ను హౌస్ అరెస్టు చేశారు. ధర్నాలో గొట్టిపాటి చౌదరిబాబు, పసుపులేటి కోటేశ్వరరావు, కొనికి శ్రీనివాసరావు, అయినాల శ్రీనివాసరావు, దేవా, సురేష్, నంబుల కొండలు, నాగభోతు సుజాత పాల్గొన్నారు.

రేపల్లెలో వద్ద కిరోసిన్ పోసుకున్న మహిళ

చీరాలలో నల్లచొక్కాతో కొండయ్య నిరసన

**అద్దంకి :** చంద్రబాబును అరెస్ట్ చేసిన నేపథ్యంలో టిడిపి నాయకులను శనివారం తెల్లవారు జామున పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా దుకాణాలను మూయించారు. అయితే టిడిపి నాయకులు రామ్‌నగర్, నల్లవాగు బ్రిడ్జి, సింగర కొండ రోడ్డు, గురుకుల పాఠశాల సర్కిల్ వద్ద రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాల టైర్లకు గాలి తీసి ట్రాఫిక్ నిర్బంధించారు. టైర్లకు గాలి తీసిన టిడిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి జే.పంగులూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**రేపల్లె :** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. సీఎం జగన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చారు. చంద్రబాబు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అరెస్టుకు నిరసనగా టౌన్ పోలీసు స్టేషన్ వద్ద మైనేనివారి పాలెం గ్రామానికి చెందిన మంగమ్మ అనే తెలుగు మహిళ తన ఒంటి మీద పెట్రోల్ పోసుకుని ఆత్మహుతికి పాల్పడింది. వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యి మహిళను కాపాడారు.

**బాపట్ల :** టిడిపి అధినేత నారా చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపు చర్యేనని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆరోపించారు. అవినీతి మరక లేని చంద్రబాబుపై బురద జల్లడమే లక్ష్యంగా లేనిపోని అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని అన్నారు. అప్పికట్లలో టిడిపి నాయకులు ఇనగంటి గాంధీని పోలీసులు శనివారం హౌస్ అరెస్ట్ చేశారు. మండలంలోని కంకటపాలెంలో శనివారం సిఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. టిడిపి గ్రామ అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వంలో నిరసన చేపట్టారు. పిట్టలవానిపాలెం, చందోలులో చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల మాజీ కన్వీనర్ సాంబరాజు, మీరా పాల్గొన్నారు.

**ఇంకొల్లు రూరల్ :** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఇంకొల్లులో ర్యాలి నిర్వహించారు. చెరువుకట్టపై ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన తెలిపారు.

**పర్చూరు :** పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, కడవకుదురు, మార్టూరు, యద్దనపూడి ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. ఆగ్రహంతో ఉన్న టీడీపీ శ్రేణులు పోలీస్ స్టేషన్ గేట్లను నెట్టుకుంటూ కార్యకర్తలు రోడ్డు మీదకి వచ్చారు. బొమ్మల సెంటర్లో టిడిపి కార్యకర్తలు బైఠాయించడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులకు కార్యకర్తలకు తీవ్ర వాగ్వాదం జరిగింది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించి ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చివరకు కార్యకర్తలను పోలీసు జీవులో ఎక్కించుకొని పోలీసు స్టేషన్కు తరలించారు.

**రేపల్లె :** చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని జైభీం భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ ఖండించారు. **చెరుకుపల్లి :** కనగాల గ్రామంలో జాతీయ రహదారిపై ధర్నా చేశారు. గూడవల్లి గ్రామంలో టిడిపి మహిళలు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. టిడిపి మండల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**చీరాల :** చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామ్యమని టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. అరెస్టును వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జిలలు, నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలిపారు. ఆందోళన చేస్తున్న టిడిపి కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టును టిడిపి నాయకులు సజ్జ వెంకటేశ్వరరావు ఖండించారు.

కొల్లూరులో ర్యాలీ చేస్తున్న టిడిపి నేతలు

## కుట్రపూరితంగా చంద్రబాబు అరెస్టు : ఏలూరి

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు చీకటి రోజని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు అమానవీయమని అన్నారు. ప్రజాస్వామ్యానికి అవమానకరమని అన్నారు. నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబును ఆగమేఘాలపై అరెస్టు చేసేందుకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. పథకం ప్రకారమే చంద్రబాబు అరెస్ట్ కుట్ర చేశారన్నారు. చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించాలనే వైసీపీ నేతల పన్నాగం పన్నారన్నారు. ప్రజల్లో టిడిపికి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక, రాజకీయంగా ఎదుర్కోలేక వైసిపి చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేస్తూ అక్రమ అరెస్టుకు తెర లేపిందన్నారు. గతంలో ఎన్నో కేసులు పెట్టి నిరూపించలేకపోయారని గుర్తు చేశారు. ఏపీలో పోలీసు వ్యవస్థ జగన్‌కు దాసోహం అయిందన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా, న్యాయవాదులు ప్రశ్నించిన దానికి సమాధానం చెప్పకుండా, అడిగిన పత్రాలు కొన్ని గంటల తర్వాత ఇస్తామని చెప్పడం ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబు అరెస్ట్ కుట్ర జరిగిందన్నారు.

# పసివాడి వైద్యఖర్చులకు రూ.30 వేల ఆర్థికసాయం

**ప్రజాశక్తి - చీరాల**

ఎన్ ఆర్ అండ్ పిఎం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఓ పసిబిడ్డ వైద్య ఖర్చుల నిమిత్తం మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం రూ.30వేల ఆర్థిక సాయాన్ని పసిబిడ్డ తండ్రికి అందజేశారు. వివరాల్లోకి వెళితే.. విజయవాడ రెయిన్బో హాస్పిటల్‌లో 16నెలల హనీష్ చిన్నారి కిడ్నీ, లివర్, మెదడు సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. చిన్నారి తండ్రి కంకణంపాటి నరేంద్ర ఈపాటికి రూ.6లక్షలకుపైగా వైద్యం చేయిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా వైద్య ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులను ఆశ్రయించారు. వైద్యానికి సంబంధించిన రిపోర్టులు, చికిత్స పొందుతున్న చిన్నారి ఫోటోలను చూసి వెంటనే స్పందించారు. దీంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు మానవత్వంతో బాధ్యతగా రూ.30వేల నగదును అందచేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, డేగల తిరుపతిరావు, చింతా రమేష్, శీరాం రమేష్, సుభాషిణి, చారుగుళ్ళ ప్రసాద్, వెంకటస్వామి, మామిడాల శ్రీనివాసరావు, భాస్కర్, నారాయణరావు, నారాయణమూర్తి పాల్గొన్నారు.

పసిబిడ్డ వైద్యానికి ఆర్థిక సహాయం చేస్తున్న వాకర్స్

# చంద్రబాబు అరెస్టుపై పెల్లుబికిన ఆగ్రహం

**ఎక్కడికక్కడే టిడిపి శ్రేణుల నిరసన ● పలుచోట్ల సిఎం జగన్ దిష్టిబొమ్మలు దహనం ● ఎమ్మెల్యేలు, నాయకుల హౌస్ అరెస్టు**

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కనిగిరిలో టిడిపి శ్రేణుల రాస్తారోకో

**ప్రజాశక్తి-టంగుటూరు**

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్వగ్రామం తూర్పు నాయుడుపాలెంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. శనివారం ఉదయం 6 గంటలకే స్వామి ఇంటిని పోలీసులు చుట్టుముట్టారు. ఇంటికి అన్ని దిక్కుల వద్ద మోహరించారు. చంద్రబాబు అరెస్టు, ఎమ్మెల్యే స్వామి హౌస్ అరెస్ట్ కోసం పోలీసులు నాయుడుపాలెం వస్తున్నారన్న సమాచారంతో టిడిపి నాయకులు స్వామి ఇంటి వద్దకు భారీగా చేరుకున్నారు. శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషాలతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది స్వామి ఇంటికి వచ్చి అప్పటికప్పుడే నోటీసులు ఇచ్చి 144వ సెక్షన్ అమలులో ఉందని, ఒకే చోట నలుగురు గుమికూడి ఉండకూడదంటూ స్వామిని నిర్బంధించారు. పోలీసుల తీరును ఎమ్మెల్యే స్వామి తీవ్రంగా తప్పుపట్టారు. పోలీసుల తీరు మరీ దారుణంగా ఉందని, వైసీపీ కార్యకర్తల మాదిరిగా పోలీసులు పనిచేస్తున్నారని విమర్శించారు. అనంతరం కొద్దిసేపటి తర్వాత స్వామి ఇంటి ఆవరణలో ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు టిడిపి నాయకులు ప్రయత్నించగా ఎమ్మెల్యే స్వామిని, టిడిపి నాయకులను పోలీసులు చెదరగొట్టారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కామని నాగశ్రీను, మద్దిరాల వెంకట్రావు, తిప్పగుడిసె రమేష్‌బాబు, సవలం సుధాకర్ తదితరులను పోలీసులు బలవంతంగా జీపులో ఎక్కించి టంగుటూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**కనిగిరి:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును శనివారం తెల్లవారుజామున నంద్యాలలో పోలీసులు అరెస్ట్ చేయగా కనిగిరిలో ఆయనకు మద్దతుగా నిరసనలు తెలపకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. తెల్లవారుజామునే కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటికి తాళం వేసి ఆయనను బయటకు రానివ్వకుండా నిర్బంధించారు. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల రిబ్బన్లు ధరించి నల్ల బెలూన్లను ఎగురవేసి నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడును ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అకారణంగా అర్ధరాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమని టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. చంద్రబాబు అరెస్టుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నిరసన తెలిపిన టిడిపి నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

**వెలిగండ్ల:** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం వెలిగండ్లలో నిరసన, ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అరెస్ట్ అయిన వెంటనే ఉదయం మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, బిసి సెల్ నాయకులు కసునూరి మౌలాలి, కర్నాటి భాస్కర్‌లను వారి ఇళ్లలో అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. పామూరు సిఐ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు నిరసన తెలిపే వారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, కొండు భాస్కర్‌రెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**సిఎస్ పురంరూరల్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడంపై మండలంలోని టిడిపి శ్రేణులు శనివారం నిరసన తెలిపారు. టిడిపి శ్రేణుల నిరసనను అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తుగా టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య)ను, పార్టీ సీనియర్ నాయకుడు నాగిశెట్టి (ఎన్‌సి) చిన్న మాలకొండయ్యలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఇందుకు నిరసనగా టిడిపి కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి పార్టీ కార్యాలయం వద్ద నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసన తెలియజేస్తున్న వారిని కూడా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ నిరసన కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, ఎన్‌సీ మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, షేక్ అబ్దుల్లా, నన్నసాని వరలక్ష్మయ్య యాదవ్, గజ్జల కోటిరెడ్డి, చావా చంద్రశేఖర్, కొనంకి వెంకట కొండయ్య, ధనంకుల నాగరాజు, ఇండ్ల లక్ష్మయ్య, గల్లా చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**పొన్నలూరు:** టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలశ్రీబాల వీరంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య సూచనల మేరకు పొన్నలూరు మండల అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.

**సిఎస్ పురం:** మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం దారుణమని మండల టిడిపి అధ్యక్షులు బి వెంగయ్య అన్నారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడంపై శనివారం సిఎస్ పురం మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ముందస్తుగా ఎస్ఐ అనిల్‌కుమార్ టిడిపి నాయకులు వెంగయ్య, ఎంసి మాలకొండయ్య, పి రవికుమార్, కె వెంకటకొండయ్య, శ్రీనివాసులుతో పాటు మరో 25మంది కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన ఒక గొప్ప వ్యక్తిని ధైర్యంగా ఎదుర్కోలేక దొంగచాటుగా అక్రమంగా అరెస్టు చేయించడం జగన్ చేతగానితనమని విమర్శించారు.

**కంభం:** నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

**పెద్దారవీడు:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పెద్దారవీడు, దోర్నాల మండలం నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, లేనిచో ప్రజాగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం పెద్దారవీడు మండల పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలిపారు.

**కొత్తపట్నం:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో సీఎం జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా నాయకులు గేనం సుబ్బారావు, కోడూరి విష్ణు, పోలయ్య, మండల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**లాఠీ ఛార్జ్.. పలువురికి గాయాలు**

**పొదిలి / కొనకనమిట్ల:** చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పొదిలి పట్టణంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. కొందరు నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు మరికొందరు నాయకులను అడ్డుకున్నారు. నంద్యాలలో అరెస్టు చేసిన చంద్రబాబును గిద్దలూరు, బేస్తవారిపేట జంక్షన్ మీదుగా కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల పరిధిలో తాడివారిపల్లి, వేములపాడు ఘాట్ రోడ్డు, గొట్లగట్టు, చినారికట్ల జంక్షన్ల మీదుగా పొదిలి నుంచి ఒంగోలు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో పొదిలి పట్టణంలో అరెస్టు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేసిన టిడిపి కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జీ చేశారు. ఈ సందర్భంగా నలుగురు యువకులకు గాయాలయ్యాయి. మండలంలోని కుంచేపల్లి గ్రామం టీడీపీ నాయకులు వరికుంట్ల అనిల్ (పండు) ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్కడిక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రహదారిపై రాస్తారోకోలు, నిరసనలకు దిగారు. పొదిలి మండలంలో లాఠీఛార్జ్ చేయడంతో పలువురికి గాయాలయ్యాయి. కొనకనమిట్ల మండలంలోని నంద్యాల–ఒంగోలు రాష్ట్ర రహదారిపై గొట్లగట్టు గ్రామం వద్ద సర్పంచ్ పెరికే సుఖ్‌దేవ్ ఆధ్వర్యంలో భారీగా నాయకులు, మహిళలు రాస్తారోకోకు దిగారు.

**నాగులుప్పలపాడు:** టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో శనివారం నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటరు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకో అరగంట సాగింది. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు చూపకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేకపోయినప్పటికీ కక్ష సాధింపు చర్యతో అరెస్టు చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇటువంటి దుర్మార్గమైన చర్యలు మానుకోవాలని, లేనిచో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎస్ఐ హరిబాబు రాస్తారోకో చేస్తున్న వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. తదుపరి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

**మద్దిపాడు:** టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రమైన మద్దిపాడులో టిడిపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. శాంతియుతంగా నిరసన చేస్తుండగా పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన తెలిపిన వారిలో మండల అధ్యక్షులు మండల జయంత్ బాబు, మండవ గోపి, బాపట్ల పార్లమెంటు కార్యనిర్వహణ కార్యదర్శి కాకర్ల విజయ్, నాగన్నపాలెం సర్పంచ్ విజయ్, రైతు నాయకులు ఉమామహేశ్వరరావు, వాసు, చింతల శ్రీను, మురళి, అజయ్ బాబు, రెబ్బవరపు ప్రభాకర్ రావు, అనిల్, శేషగిరిరావు ఉన్నారు.

**తర్లుపాడు:** మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన తర్లుపాడులో దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. తర్లుపాడు మండల పరిధిలోని తాడివారిపల్లి జంక్షన్ వద్ద చంద్రబాబునాయుడు కాన్వాయ్‌ని అడ్డుకుంటున్న టిడిపి నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు కంచర్ల కాశయ్య ఆధ్వర్యంలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో పోలీసులకు కార్యకర్తలకు తోపులాట జరిగింది. ఈ క్రమంలో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. తర్లుపాడు బస్టాండ్‌లో కాలంగి పెద్ద శ్రీనివాసులు, ఈర్ల వెంకట ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డిని ఉదయాన్నే తాడివారిపల్లి ఎస్ఐ సుధాకర్ అదుపులోకి తీసుకొని పొదిలి సర్కిల్ కార్యాలయానికి తరలించారు. పొదిలి సీఐ రాఘవేంద్రరావు, తాడివారిపల్లె ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలను చెదరగొట్టి కాన్వాయ్ సాఫీగా వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు.

**శింగరాయకొండ:** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని శనివారం శింగరాయకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు కందుకూరు రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు. అప్పటికే ముందస్తుగా తెలుగుదేశం పార్టీ నాయకులను శింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

చంద్రబాబు అరెస్టును టీడీపీ ఒంగోలు పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు ఒక ప్రకటనలో ఖండించారు. సీఐ దాచేపల్లి రంగనాథ్ ఎస్ఐ టి శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులందరినీ పోలీస్ స్టేషన్‌కు తరలించి అక్కడే ఉంచారు.

కందుల నారాయణరెడ్డిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

## జగన్ కళ్లల్లో ఆనందం కోసమే అరెస్టు

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

'ప్రజాస్వామ్యానికి ఇది ఒక చీకటి రోజు. సిఎం జగన్ రాజ్యాంగానికి, వ్యవస్థలకు తూట్లు పొడిచేలా చంద్రబాబును అరెస్టు చేశారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో మచ్చలేని నేత చంద్రబాబు సిఎంగా, ప్రతిపక్ష నేతగా రాష్ట్రానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేని నేతను అరెస్టు చేయడం చూస్తుంటే జగన్ కళ్లల్లో ఆనందం కోసమే సీఐడీ, కొందరు పోలీసు అధికారులు పనిచేస్తున్నారు' అని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు సిపిల్ పోలీసులు మందుస్తుగా టిడిపి నాయకుల అరెస్టులకు శ్రీకారం చూట్టారు. అందులో భాగంగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటికి తెల్లవారుజామున 4.30 గంటలకు పెద్దఎత్తున చేరుకున్న పోలీసులు కందుల నారాయణరెడ్డిని ఇంటి నుంచి బయటకు రాన్వికుండా మార్కాపురం డీఎస్పీ జి వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో హౌస్ అరెస్టు చేశారు.

## ఒక్కరోజైనా జైలులో ఉంచాలనే..

**ప్రజాశక్తి-టంగుటూరు**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని, ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అభివర్ణించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్యే స్వామి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 16 నెలలో జైలులో ఉన్నాడని, కనీసం ఒక్కరోజైనా చంద్రబాబును జైల్లో ఉంచాలన్న కుట్రతోనే శని, ఆదివారాలు కోర్టు సెలవులు ఉన్నప్పుడే చూసి అక్రమ అరెస్టులకు పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.43 వేల కోట్ల అవినీతి జగన్‌రెడ్డిపై నిరూపితమై 16 నెలలు జైలు శిక్ష అనుభవించాడని, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు పాత్ర ఉందన్న అనుమానంతో ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్వామి వెంట టీడీపీ నాయకులు ఈదర ప్రభాకర్, బొజ్జా శ్రీనివాసులు, చిరుమామిళ్ల గోపికృష్ణ, పునుగోటి పవన్ కుమార్, మేడికొండ రవీంద్ర, మేడికొండ శ్రీను, దామచర్ల పిచ్చన్న తదితరులు ఉన్నారు.

## చీమకుర్తిలో వృద్ధునిపై లాఠీ దెబ్బలు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

వృద్ధుని వీపుపై లాఠీ దెబ్బలు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును చూసేందుకు రోడ్డు పక్కన నిలబడిన వృద్ధునిపై పోలీసులు లాఠీలతో జులుం ప్రదర్శించారు. శనివారం చంద్ర బాబును తరలిస్తున్న పోలీసు కాన్వాయ్ చీమకుర్తి మీదుగా ఒంగోలు వెళుతుందని తెలిసిన టిడిపి అభిమానులు చంద్రబాబును చూసేందుకు తరలివచ్చారు. కాన్వాయ్ స్థానిక పడమర బైపాస్ మీదుగా తూర్పు బైపాస్ జంక్షన్‌కు చేరుకుంది. ఆ సెంటర్‌లో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు రోడ్డు వెంబడి నిలబడ్డారు. అయితే రోడ్డు వెంబడి నిలబడిన కిలారి రాములు(65)ను పోలీసులు అత్యుత్సాహంగా లాఠీతో నెట్టారు. రాములు కింద పడ్డాడు. పైకి లేచిన రాములును విచక్షణారహితంగా లాఠీతో పోలీసులు వీపుపై బాదారు. రాములుకు నోటిలోని పళ్లు ఊడడంతోపాటు, వీపుపై వాతలు పడ్డాయి. ఈ సంఘటనను పలువురు నేతల ఖండించారు. రోడ్డు వెంబడి నిలబడి చూస్తున్న వృద్ధుణ్ణి కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

## చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

### తెలుగు మహిళ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి మండువ లావణ్య

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని ఒంగోలు పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి మండువ లావణ్య అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి రాజకీయ కుట్రతో చంద్రబాబును అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆమె ఒక ప్రకటనలో విమర్శించారు. చంద్రబాబు అరెస్టుతో వైసిపికి కాలం చెల్లినట్లేనని అన్నారు. ఇది చంద్రబాబు అరెస్టు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేశారని అభివర్ణించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందన్నది వైసిపి అబద్ధపు ప్రచారం మాత్రమేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, గుజరాత్ సహా మొత్తం 8 రాష్ట్ర ప్రభుత్వాలతో సీమెన్స్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 సీట్లలో టీడిపిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

కంభాలపాడులో గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

## ప్రజా సంక్షేమమే జగన్ లక్ష్యం: కుందురు

**ప్రజాశక్తి-పొదిలి**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం నగర పంచాయతీ పరిధిలోని కంభాలపాడు గ్రామంలో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ అమలు చేయలేనన్ని సంక్షేమ పథకాలను ఆంధ్ర రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కోవెలకంట్ల నరసింహారావు, గొలమారి చెన్నారెడ్డి, వైసిపి మండల, నగర పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె నూర్జహాన్ బేగం, మాజీ సర్పంచ్ నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు మల్లాపురం చిన నరసింహులు, గూడూరి వినోద్, నగర పంచాయతీ కమిషనర్ ఎస్‌కె డానియల్ జోసఫ్, సిబ్బంది, గ్రామ నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తల్లపురెడ్డి వెంకట నారాయణరెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

**ప్రజాశక్తి-కనిగిరి**

కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1052 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె భరత్‌చంద్ర తెలిపారు. ఇందులో క్రిమినల్ కేసులు 103, సివిల్ కేసులు 4, భరణం కేసులు 5, ఎస్‌టిసి కేసులు 940, ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీమార్గంలో వెళ్లి రాజమార్గాన్ని అనుసరించాలని జడ్జి భరత్‌చంద్ర సూచించారు. చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్థలు పెట్టుకొని కేసుల దాకా వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కనిగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది ఉన్నారు.

# టిడిపి నాయకుల ఆందోళన.. అరెస్టు

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం పరిధిలో పోలీసులు, టిడిపి నాయకుల మధ్య వాగ్వివాదం

మార్కాపురంలో పోలీసుల అదుపులో టిడిపి నాయకులు

చంద్రబాబు నాయుడిని అరెస్టును నిరసిస్తూ శనివారం ఉదయం టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర కర్నూలు-విజయవాడ జాతీయ రహదారిపై ఆందోళన చేసేందుకు వెళుతుండగా గురిజేపల్లి వద్ద ఎస్ఐ జి కోటయ్య అరెస్టు చేశారు. హౌస్ అరెస్టులో ఉంచారు. అలాగే టిడిపి నాయకులు పట్టణంలో నల్లబ్యాడ్జీలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. వారిలో షేక్ ఇస్మాయిల్, కొర్రపోలు సుందర్, చేదూరి గంగయ్యలను కూడా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

**త్రిపురాంతకం:** చంద్రబాబు నాయుడు అరెస్టు విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు మండలంలోని మేడపి జాతీయ రహదారిపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న మండల నాయకులను దర్శి డిఎస్పి అశోకవర్ధన్‌రెడ్డి, సిఐ పాపారావు, పోలీస్ సిబ్బంది ధర్నా చేస్తున్న టిడిపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మేకల వల్లరాజు, యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదు, మాజీ కన్వీనర్లు మోటకట్ల శ్రీనివాసరెడ్డి, మల్లెల అల్లూరిరెడ్డి, దేవినేని సలమయ్య, ఓట్ల వెంకటేశ్వర్లు, వంకాయలపాటి ఆంజనేయులు, కటికి ఏడుకొండలు, కంచుపాటి కోటేశ్వరరావు, గుర్రం సునీలు, నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

**పుల్లలచెరువు:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పుల్లలచెరువు గ్రామంలోని బస్టాండు సెంటర్లో టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. ఎన్టీఆర్ బొమ్మ వద్ద నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పసుపు సైన్యం రోడ్డెక్కి సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాధ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**పెద్దదోర్నాల:** చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు, అక్రమ అరెస్టుకు నిరసనగా కుంటలో రోడ్డుపై బైఠాయించిన దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మార్కాపురం రూరల్:** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం స్థానిక దోర్నాల బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వక్కలగడ్డ మల్లికార్జున్, మౌలాలి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. నిరసన ప్రదర్శనలకు అనుమతి లేదంటూ పట్టణ పోలీసులు టిడిపి నాయకులను అడ్డగించి బలవతంగా అరెస్టు చేసి పట్టణ పోలీస్‌సేష్టన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, కొప్పుల శ్రీను, పఠాన్ ఇబ్రహీం, దూదేకుల మస్తాన్, నాలి కొండయ్య, మొగల్ షకీర్ హుస్సేన్ బేగ్, దొడ్డ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**దొనకొండ:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల టీడీపీ నాయకులు శనివారం దొనకొండ బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. జగన్ డౌన్‌డౌన్ అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్ శివకోటేశ్వరరావు, కామేపల్లి చెంచయ్య, షేక్ తోహిద్, వడ్డమూడి చెన్నయ్య, వల్లపునేని వెంకటస్వామి, మోడి వెంకటేశ్వర్లు, పులిమి రమణాయాదవ్ మరికొందరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల టీడీపీ అధ్యక్షుడు శివకోటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు తోహిద్, మాజీ మండల పార్టీ కార్యదర్శి కె సుబ్బారావులను పోలీసులు ఇళ్ల వద్దకు వెళ్లి ఉదయం 7 గంటలకు అదుపులోకి తీసుకొని మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

**దరిశి:** చంద్రబాబునాయుడు అరెస్టు అన్యాయమని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దరిశి నియోజకవర్గం టిడిపి తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా వారు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావాలనే చంద్రబాబునాయుడును అరెస్టు చేయించడం దుర్మార్గమని అన్నారు. తాళ్లూరులో కూడా అరెస్టుకు టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, మరికొంతమందిని హౌస్ అరెస్టు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లును నగర పంచాయతీ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్‌లను పోలీసు స్టేషన్‌లో ఉంచారు.

**కొండపి:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య ఆదేశాల మేరకు శనివారం కొండపిలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు కొవ్వొత్తులతో సాగింది. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ బొమ్మవద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**గిద్దలూరు:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ స్థానిక టిడిపి నాయకులు శనివారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చొని కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిల్లా రమేష్ యాదవ్, బునాబోయిన చంద్రశేఖర్ యాదవ్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్‌బాషా, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు బద్రి బాషా, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు ఉలాపు బాల చెన్నయ్య, బొజ్జ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**పిసిపల్లి:** మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన పిసిపల్లిలో నిరసన చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, నాగోచు శ్రీనులను హౌస్ అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బోగడ రత్నయ్య, ఏనుగంటి నాగేంద్రబాబు, పెద్దదన్న, ఉండ్యాల పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొండపి:** చంద్రబాబు అరెస్టుపై ముందస్తు చర్యలో భాగంగా మండలంలోని టిడిపి ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని టిడిపి నాయకులు కొండపి కేంద్రానికి చేరుకొని నల్ల బ్యాడ్జీలతో టంగుటూరు రోడ్డులో గురుకుల పాఠశాల నుంచి పోలీసు స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద ధర్నా చేస్తున్న టిడిపి నాయకులను పోలీసు సిబ్బంది అడ్డుకొని పోలీసు స్టేసన్‌కు తీసుకొని వెళ్లారు. బైండోవర్ చేసిన 16 మందిని పలు పోలీసు స్టేషన్లకు తరలించారు. అక్కడ నుంచి సాయంత్రం పంపించివేసినట్లు ఎస్ఐ వైవి రమణయ్య తెలిపారు.

**గిద్దలూరు:** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో టిడిపి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అశోక్‌రెడ్డిని బయటకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేసి ఒక్కరోజైనా జైల్లో పెట్టి రాక్షస ఆనందం పొందాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. సైకో ముఖ్యమంత్రి జగన్ ఉన్మాదానికి ఇది పరాకాష్ట అని అన్నారు.

**రాచర్ల:** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులో భాగంగా రాచర్ల మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, తాహేర్‌బాషా, దప్పిలి కాశిరెడ్డి, సిరిగిరి వెంకటపతి, చిట్టెం ఆరోగ్యం, అశోక్‌లకు ముందస్తు నోటీసులు ఇచ్చి రాచర్ల పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు.

# పాదయాత్ర ప్రారంభ సభకు తరలిరండి: సిపిఎం

**ప్రజాశక్తి-దొనకొండ**

ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధిని కోరుతూ సిపిఎం పాదయాత్ర ప్రారంభ సభ దొనకొండ బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం ఉదయం జరుగుతుందని, ఈ సభలో మండల ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం రమేష్ కోరారు. మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం ప్రచార జాతాను శనివారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఏర్పడి 42 ఏళ్లు గడిచినా రాష్ట్రంలో పరిపాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడే ఉందని అన్నారు. దొనకొండ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీరు అందించలేక ట్రాక్టర్లల్లో దూరప్రాంతాల నుంచి వారానికి ఒకసారి నీరు అందిస్తున్నారని అన్నారు. దొనకొండ పారిశ్రామిక కేంద్రం మాటలకు, పర్యటనలకు పరిమితం అయిందన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గానికి రూ.2,300 కోట్ల బడ్జెట్ అవసరమైతే ఇప్పటికి రూ.500 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వెలిగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తిచేసి ఈ ఏడాది పంటలకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం పాదయాత్ర డిమాండ్ చేస్తోందన్నారు. సిపిఎం దర్శి డివిజన్ నాయకులు తాండవ రంగారావు, చిరుపల్లి అంజయ్య మాట్లాడారు. పాదయాత్ర ప్రారంభానికి సీపీఎం మాజీ ఎంపి మధు హాజరవుతారని తెలిపారు. సీపీఎం కార్యకర్తలు హనుమయ్య, కుందుర్తి అనిల్, కిరణ్‌కుమార్, బాలరాజు, నాగార్జున, గురుబ్రహ్మం, శ్రీనివాసరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రచార జాతాను ప్రారంభిస్తున్న సిపిఎం నాయకులు

# చంద్రబాబు అరెస్టులో ఎలాంటి దురుద్దేశాలూ లేవు..

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి మోపిదేవి

**ప్రజాశక్తి -రేపల్లె**

ప్రజల సొమ్ము కాజేసిన కేసులోనే చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్టు చేశారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టులో అసలు విషయం పక్కకు వెళ్లేలా టీడీపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అరెస్ట్‌లో ఎలాంటి దురుద్దేశాలు లేవని అన్నారు. బలమైన ఆధారాలతోనే సిట్ వేశామని తెలిపారు. సీఎం జగన్ ప్రభుత్వం ఎంతో సంయమనంతో ఉందని అన్నారు. దర్యాప్తు సంస్థలు ఎంతో స్వేచ్ఛగా దర్యాప్తు చేస్తున్నాయన్నారు. దేశంలో అత్యంత హేయమైనది ఆర్థిక నేరమని పేర్కొన్నారు. స్కీమ్ పేరుతో స్కామ్ చేశారని ఆయన విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టు అయ్యాక రాజకీయ దురుద్దేశాలతోనే తనను అరెస్టు చేశారంటూ వ్యాఖ్యానించడం, ఎఫ్ఐఆర్ లేదు, నోటీసులు లేవని, టీడీపీ లేనిపోని ఆరోపణలు చేస్తోన్నారని, అన్నీ తెలిసే రెండు మూడు రోజుల నుంచి అరెస్టు గురించి ఆయన మాట్లాడుతున్నారని మోపిదేవి గుర్తుచేశారు. 2014-2019 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తప్పుడు కంపెనీలు సృష్టించి ప్రజాధనాన్ని అవినీతి అక్రమాల ద్వారా తన ఖాతాలకు జమ చేసుకున్నారని వివరించారు. రాజధాని నిర్మాణం పేరుతో కొన్ని సూట్ కేస్ కంపెనీలను సృష్టించి కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించిన వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు. షాపూజీ పల్లంజీ, ఎల్ అండ్ టి కంపెనీల ద్వారా రూ.118కోట్లు తన ఖాతాల్లోకి మళ్లించుకున్నారని అన్నారు. కేంద్ర విచారణ సంస్థ చేపట్టిన దర్యాప్తులో వెల్లడైనదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ఐటీ విభాగం కేసు నమోదు చేసిందన్నారు. 2015లో నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరుతో సీమెన్ సంస్థ ద్వారా తప్పుడు ఒప్పందాలు కుదుర్చుకొని రూ. 371కోట్ల నిధులను తన ఖాతాల్లోనికి మళ్లించుకున్నారని చెప్పారు. చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామికమని రోడ్లపైకి వచ్చి నిరసన చేస్తున్న టిడిపి నాయకులకు ప్రజాధనం దారి మళ్లితే పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఐటీ కేంద్ర ప్రభుత్వ సంస్థని, రాష్ట్ర ప్రభుత్వానికి చెందింది కాదని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించిన కేసులు ఆయనపై ఉన్నాయని గుర్తుచేశారు. ప్రతిసారి హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడం తప్ప విచారణ సంస్థలను నిజాయితీగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు. ప్రజాధనాన్ని అవినీతి, అక్రమ పద్ధతుల ద్వారా లూటీ చేసిన చంద్రబాబుకు పాపం పండిందని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి - వేటపాలెం, చిన్నగంజాం**

ఏలూరి ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చిన్నగంజాం జెడ్‌పి హై స్కూల్లో ఈనెల 10న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వైద్య శిబిరంలో బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించిన తర్వాత కంటి వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అవసరమైన వారికి శంకర్ కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు అందిస్తారన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**ప్రజాశక్తి - పర్చూరు**

ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఐఆర్‌పి కోఆర్డినేటర్ చందనాల రమేష్‌బాబు సూచించారు. మండలంలోని ఏదుబాడు గ్రామంలో శనగలో వచ్చు పచ్చపురుగు నివారణకు దశపర్ణి కషాయం తయారు చేసే విధానం వివరించారు. ప్రకృతి వ్యవసాయానికి అంటే రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ పదార్థాలు వాడటమేనని అన్నారు. దీనివల్ల భూమి సారవంతమవుతుందని అన్నారు. వ్యవసాయ ఖర్చులు తగ్గడంతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో దాసరి సుజాత, సిహెచ్ అప్పారావు, చెంచయ్య, సియోను, శైలజ పాల్గొన్నారు.

## కోర్టు భవనాల పరిశీలన

**ప్రజాశక్తి - పర్చూరు**

న్యాయమూర్తులకు భద్రత, వసతులు తదితర అంశాలకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయమూర్తుల బద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కోర్టు భవనాలను పరిశీలించారు. బాపట్ల జిల్లా బద్రతా ఆర్ఐ బి శ్రీకాంత్, మార్టూరు సిఐ ఫిరోజ్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు భవనాల తోపాటు న్యాయమూర్తుల నివాసాలను పరిశీలించారు. సమగ్ర సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్ చెంచుప్రసాద్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రంలో సిఎం జగన్ సంక్షేమ పాలన: ఎంపీ

మోపిదేవికి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి- రేపల్లె**

రాష్ట్రంలో నూతన పాలనా విధానాన్ని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలులోకి తీసుకొచ్చారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. మండలంలోని వడ్డివారిపాలెం లో రూ.50లక్షలతో నిర్మించిన సచివాల య భవనాన్ని, గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం క్రింద రూ.15లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన శనివారం ప్రారంభించారు. మును పెన్నడూ లేని విధంగా నవరత్నాల పేరుతో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే రీతిలో పరి పాలన చేస్తున్నారని అన్నారు. సచివాల య వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను ముందుగా పేర్కొన్న క్యాలెండరు ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజలను సంక్షేమ పథకాలతో ఆదు కోవడం ప్రతిపక్ష పార్టీలకి నచ్చడం లేదని అన్నారు. దీంతో ప్రభుత్వంపై లేనిపోని అపనిందలు వేస్తూ ప్రతిపక్షాలు ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నాయ న్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా జగన్‌ను ప్రజలు ఆశీర్వాదించాలని కోరారు. జగనన్న గృహ సారధులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు స్థానికంగా ఉన్న నాయకులతో కలిసి పనిచేస్తే 2024లో మరోసారి జగన్ సిఎం అవటం ఖాయమన్నారు. ఇప్పటికే గడప గడపకు ప్రభుత్వం పేరుతో లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందిన సంక్షేమ పథకాల వివరాలతో ప్రతి ఇంటిని సందర్శిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లి ఖార్జునరావు, రేపల్లె రూరల్ వైసిపి కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, వడ్డీవారి పాలెం సర్పంచ్ సునీత శ్రీనివాసరావు, బొందలగరువు ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసన్న, కోట జస్వంత్ పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**ప్రజాశక్తి-చీరాల**

ఇసుక వాహనాలను ఆపి వారివద్ద నుండి పోలీస్ నంటూ నగదు వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిని శనివారం ఈపూరుపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ విషయం పై ఈపూరుపాలెం ఎస్సై జనార్దన్ తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల ప్రాంతంలో నివాసం ఉంటున్న జె ప్రభుదాస్ అనే వ్యక్తి వాడరేవుకు చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు.అయితే ఇటీవల ఈ వ్యక్తి ఇతను శుక్రవారం రాత్రి వాడరేవులో ఇసుక ట్రాక్టర్లను ఆపి తాను పోలీస్ నంటూ డ్రైవర్ లతో బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇదే అదునుగా వారి వద్ద రూ.5 వేలు వసూలు చేశాడు. దీంతో వాడరేవుకు చెందిన వెంకటేశ్వర్లు ఈపూరుపాలెం పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయటం జరిగింది అన్నారు. రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

## యువకుడి వైద్యానికి ఫ్రెండ్స్ ఆదర్శయూత్ ఆర్థికసాయం

ఆర్థిక సహాయం చేస్తున్న ఫ్రెండ్స్ బృందం

**ప్రజాశక్తి - బాపట్ల**

కంటి చూపు సక్రమంగా లేకపోయినా కూలి పనికి వెళ్లి ప్రమాదవశాత్తూ కిందపడి కాలుతుంటి విరిగి మంచానికే పరిమితమైన నిరుపేద యువకుడికి శనివారం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ టీం ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలో దేవుడు మాన్యంకు చెందిన కీర్తి గోపి అనే యువకుడికి కంటిచూపు సక్రమంగా లేక దీనికి తోడు కాలుతుంటే విరిగి వైద్యం చేయించుకునే స్తోమత లేక బాధపడుతున్న యువకుడికి ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ రూ.5వేలు ఆర్థిక సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణ, చల్లా శ్రీనివాసరావు, బీమా కోటేశ్వరరావు, యాశం రాజ రమేష్, కోటికలపూడి జయరాం, నరాలశెట్టి నాగరాజు, విన్నకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపాక హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

## హరిప్రసాద్‌కు ఘన సన్మానం

**ప్రజాశక్తి - పర్చూరు :** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా పర్చూరుకు చెందిన మామిడిపాక హరిప్రసాద్ ఎంపికయ్యారు. ఈమేరకు ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ ఉత్తర్వులు జారీచేసినట్లు హరిప్రసాద్ తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు హరిప్రసాద్ ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు సీరం సుబ్బారావు, పల్లపోతు రాఘవయ్య, ఊటుకూరి సుబ్బారావు, బాపనపల్లి భాస్కరరావు, ఎక్కల సుబ్బారావు, మామిడిపాక పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## హనుమజపాలెంలో నేత్రదానం

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ :** మాజీ సర్పంచ్ దేవభక్తుని చంద్రమౌళి శనివారం మృతి చెందారు. ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోటరీ అవయవదాన కమిటీ సభ్యులకు నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు హనుమోజిపాలెం వచ్చి కార్నియాలను సేకరించినారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు నల్లమోతు రాణి, నల్లమోతు ఉమా, కొల్లూరి మాధవి, నల్లమోతు మధుసూదనరావు, కొల్లూరి పానకాలు చౌదరి, దేవభక్తిని చందు, విజయ భాస్కరరావు, జీవనజ్యోతి, సుష్మలను నేత్రదానం అవయవ కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి స్వామి, క్లబ్‌అధ్యక్ష, కార్యదర్శులు కరి కమలేశ్వరరావు, జెట్టి వెంకటేశ్వర్లు అభినందించారు.

దేవభక్తుని చంద్రమౌళి

శివసుబ్రమణ్యం జన్మదిన కేక్ కట్ చేస్తున్న తెలుగు యువత

## 'కమతం' జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి - రేపల్లె :** మండల తెలుగు యువత అధ్యక్షుడు కమతం శివ సుబ్రమణ్యం జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. యువతకు కమతం శివ ఆదర్శనీయుడని టిడిపి నాయకులు అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తని అన్నారు. అటువంటి నాయకుని జన్మదినం వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కమతం శివ సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 391 కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి - పర్చూరు :** కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 391కేసులు పరిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం శుభావాణి, జూనియర్ సివిల్ జడ్జి పి శాంతి ప్రిసైడింగ్ జడ్జిలుగా వ్యవహరించారు. రెండు బెంచీల మెంబర్లుగా సిహెచ్ శ్రీరమణి, కె ధనలక్ష్మి, ఆర్ రమేష్‌బాబు, టి రాజేష్, బార్ అధ్యక్షుడు కొల్లా నరేంద్ర కుమార్, అడ్వకేట్ రావి సత్యనారాయణ, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, ఉదయ్ భాస్కర్, కోటా శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, ఆకుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న డాక్టర్ ఉగ్ర

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం: ఉగ్ర

**ప్రజాశక్తి-కనిగిరి**

చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో కనిగిరిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. భారీగా టీడీపీ శ్రేణులు పాల్గొని సీఎం డౌన్..డౌన్, సేవ్ డెమోక్రసీ.. సేవ్ ఏపీ అంటూ నినాదాలు చేశారు. టిడిపి శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు, తెలుగు మహిళలు, టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రజాస్వామికమన్నారు. న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజాసైన్స్ సంస్థల్లో అగ్రభాగాన జెవివి

## బహిరంగ సభలో వక్తలు

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

దేశంలో గల ప్రజాసైన్స్ సంస్థలలో జనవిజ్ఞాన వేదిక అగ్రభాగాన నిలిచి పని చేస్తోందని ప్రజాసైన్స్ ఉద్యమ నాయకులు గోపీనాథన్ తెలిపారు. జనవిజ్ఞాన వేదిక 17వ రాష్ట్ర మహాసభల సందర్భంగా చీరాల పట్టణంలోని గడియారం స్తంభం సెంటర్లో శనివారం బహిరంగ సభ నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక మూడున్నర దశాబ్దాలుగా రాష్ట్రంలో పని చేస్తున్నప్పటికి ఏనాడూ లేనివిధంగా ఈరోజు పాలకుల మూలంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. తెలంగాణ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శ్రీనాథ్, డాక్టర్ శివన్నారాయణ తదితరులు మాట్లాడారు. అంతకుముందు మధ్యాహ్నం జరిగిన ప్రతినిధుల సభలో గత రెండేళ్లలో జె.వి.వి నిర్వహించిన ఉద్యమాలు సంబంధించిన రిపోర్టును కార్యదర్శి ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా మహాసభ వివిధ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

మాట్లాడుతున్న విఠపు బాలసుబ్రమణ్యం

– ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య హక్కు కల్పిస్తూ చట్టం చేయాలన్న తీర్మానాన్ని నెల్లూరుకు చెందిన డాక్టర్ కాలేషా సాహెబ్ ప్రతిపాదించగా గుంటూరుకు చెందిన డాక్టర్ ఏ.ఎస్. ప్రసాద్ బలపరిచారు.

– విద్యార్థులలో అశాస్త్రీయ భావాల వ్యాప్తికి కారణమవుతున్న నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్న తీర్మానాన్ని నెల్లూరుకు చెందిన జిలానీబాషా ప్రతిపాదించగా శ్రీకాకుళంకు చెందిన జి.గిరిధర్ బలపరిచారు.

– చంద్రయాన్ 3 విజయవంతం చేసిన ఇస్రోశాస్త్రవేత్తలకు జేజేలు పలుకుతూ ఇస్రోను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్న తీర్మానాన్ని మాదాల రాము ప్రతిపాదించగా ఏలూరు కు చెందిన ఐ.వి.సుధాకర్ బలపరిచారు.

– మత్తు పదార్థాలను నియంత్రించి, మహిళలపై జరుగుతున్న హింసా కాండను నిరోధించే చర్యలు చేపట్టాలన్న తీర్మానాన్ని నెల్లూరుకు చెందిన జయమ్మ ప్రతిపాదించగా బాపట్లకు చెందిన సుభాషిని బలపరిచారు.

# పోరుబాటకు సిద్ధం

ప్రకాశం జిల్లా సమగ్రాభివద్ధి కోసం సిపిఎం పోరుబాట పాదయాత్రను చేపట్టింది. ప్రకాశం జిల్లాని వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, రూ.10 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని, జిల్లాలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఆదివారం నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్నారు. జిల్లా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నేటికీ జిల్లా సమగ్రంగా అభివద్ధి కాలేదు. సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి కల్పనా ప్రాజెక్టులు, రోడ్లు, రైల్వే లైన్లు ,పరిశ్రమలు, విద్య వైద్యం ఇలా అన్ని రంగాల్లో జిల్లా తీవ్రంగా వెనుకబడి ఉంది. జిల్లాను సమగ్రంగా అభివద్ధి చేయాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందు కోసం ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్ర ప్రకాశం జిల్లాలో ఆరు నియోజకవర్గాల పరిధిలో సెప్టెంబర్ 10వ తేదీ నుండి 23 వరకు దొనకొండ నుండి ఒంగోలు వరకు 14 రోజులు 300 కిలోమీటర్లు జరుగుతుంది. ఈ పాదయాత్రను ఆదివారం మాజీ ఎంపీ, సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు ప్రారంభించనున్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడంతో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసిన పోలీసులు ప్రకాశం. బాపట్ల జిల్లాల పరిధిలో పొదిలి, చీమకుర్తి, మద్దిపాడు, మేదరమెట్ల, మార్టూరు మీదుగా విజయవాడకు తీసుకెళ్లారు. మార్గమధ్యలోని అన్ని కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రెండు జిల్లాల్లోనూ టిడిపి శ్రేణులు రోడ్లపై బైఠాయించి.. పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. అన్ని ప్రాంతాల్లోనూ టిడిపి నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు.

పేదల దగ్గర నుండి పెద్ద మొత్తంలో యూజర్ ఛార్జీల పేరుతో వివిధ రకాలుగా పెంచిన విద్యుత్ బిల్లులను తగ్గించాలని, నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపియం ఆధ్వర్యంలో సచివాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల మీద మోయలేని పద్ధతిలో భారాలను వేస్తోంది. అదనపు సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నారు. యువతకు ఉపాధి లేక, చదువుకున్న వారికి ఉద్యోగాలు రాక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. వలసలను నివారించడం కోసం ఉపాధి సౌకర్యాలు పెంచి నిరుద్యోగ యువతను ఆదుకోవాల్సి ఉంది.

బాపట్ల జిల్లాలో కొమ్మమూరు ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో వ్యవసాయానికి 38 టి.ఎం.ల నీరు అవసరం ఉండగా ఇప్పటివరకు 9 టి.ఎం.సిల నీరు వినియోగించుకోవడం జరిగింది. సాగునీరు అందుతాయని రైతులు వరిసాగు చేశారు. కానీ వర్షాభావం కారణంగా సాగునీటి విడుదలలో ఇబ్బందులు వచ్చాయి. జిల్లాలో మాగాణి సాగుకు ఇంకా 28 టి.ఎం.సి ల నీరు కావలసి ఉంది. రాబోయే రెండు నెలల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒకవేళ వర్షాభావ పరిస్థితులు వస్తే వారా బందీ విధానంలో అయినా రైతులకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. దీంతో పాటు సాగర్ కాలువ ద్వారా సాగునీటి విడుదల జరుగకపోవడంలో రెండు జిల్లాల పరిధిలో వేల ఎకరాల్లో వరి సాగు నిలిచిపోయింది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో సాగు చేయవలసిన పంటలను సకాలంలో రైతులు వేయలేకపోయారు. బోర్లు కింద సాగు చేసిన వేసిన కొద్దిపాటి పంటలు సైతం రోజుకు రెండు గంటలు కూడా విద్యుత్ లేకపోవడంతో ఎండిపోయి రైతులు నష్టపోయారు. దీంతో ఈ ఖరీఫ్ లో అప్పులే మిగిలే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి ఖరీఫ్‌లో పంట సాగు చేసి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రబీలో సాగు చేసేవారికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని, వ్యవసాయ మోటార్లకు 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

గత వారంలో రెండు జిల్లాల్లో కురిసిన వర్షాలు మెట్ట పైర్లకు జీవం పోశాయి. మిర్చి, పొగాకు, పత్తి సాగుకు రైతులు సిద్ధపడేలా వర్షాలు కురిశాయి. దుక్కులు దున్ని పెట్టుకున్న మాగాణి పొలాల్లోకి నీరు చేరింది. కొన్ని చోట్ల నారుమడుల్లోకి నీరు చేరింది. కొన్ని రోజులుగా వరి నార్లు పోసుకొని వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు వర్షాలు ఊరటనిచ్చాయి.

రోడ్లపై పడిన గుంతలు, డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా రహదారి ప్రమాదాలు జరిపి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రహదార్ల భద్రత గురించి అధికారులు ఎన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెబుతున్నా ప్రమాదాలు ఆగడం లేదు. ఈ వారంలో బాపట్ల జిల్లా సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లాలో ఉన్న రెండు జాతీయ రహదారుల్లో రోడ్డు క్రాసింగ్‌ల వద్ద, సర్వీసు రోడ్ల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. నివారణ కోసం తీసుకుంటున్న అరకొర చర్యలు ప్రజల ప్రాణాలను కాపాడలేకపోతున్నాయి.

**- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా**

# కులం, మతం పేరుతో జరిగే దాడులను తిప్పికొట్టండి

## ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

కులం పేరుతో, మతం పేరుతో జరిగే దాడులను తిప్పికొట్టాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి బాపట్ల జిల్లా సమావేశం స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో శనివారం జిల్లా నాయకులు పి.కిరణ్ అధ్యక్షతన జరిగింది. జిల్లావ్యాప్తంగా అనేక దళాలు తయారు చేసి ప్రజల్లోకి వెళ్లాలని అనిల్ పిలుపునిచ్చారు. మనుషుల మధ్య విభేదాలు సష్టిస్తూ ప్రశ్నించే వారిపై దాడులు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరినీ చైతన్య పరచడానికి 'కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం' అనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజానాట్యమండలిని జిల్లాలో బలోపేతం చేయాలని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళారూపాలను, కళలను బ్రతికించాల్సిన ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయన్నారు. ప్రజలను చైతన్య పరచడానికి, ప్రజల కష్టాలకు కారణాలను తెలిపి ప్రజలను సంఘటిత పరచడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది మందితో బాపట్ల జిల్లా కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. బాపట్ల జిల్లా కన్వీనర్‌గా బొనిగల సుబ్బా రావు, కోకన్వీనర్‌గా పి.కిరణ్, సభ్యులుగా బి.నాగరాజు, ఎం.అయ్యప్పరెడ్డి, సత్యమూర్తి, బి.దశరథ, ఎన్.సుందరం, దక్షిణామూర్తి, పోతురాజు ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న అనిల్‌కుమార్

# దిగుబడి తగ్గింది..పెట్టుబడి పెరిగింది

## ఆందోళనలో పత్తి రైతులు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

ఈ ఏడాది దిగుబడి తగ్గి పెట్టుబడులు పెరిగాయని దోర్నాల మండలంలోని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో ముందస్తు అదునుగా వేసవిలో మండలంలోని పలు గ్రామాల్లో 650 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీలు ఇలా ఒక్కో ఎకరానికి రూ. 30 వేలు నుంచి రూ. 45 వేలు వరకు పెట్టుబడులు పెట్టారు. అయితే దిగుబడి మాత్రం పూర్తిగా తగ్గింది. ఎకరాకు ఎనిమిది నుంచి పదిహేను క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం మూడు నుంచి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతాంగం పెట్టుబడులు కూడా తీరే పరిస్థితులు లేవంటూ వాపోతున్నారు.

### వాతావరణ ప్రభావమా..నకిలీ విత్తనాలా..

ఆరుగాలం కష్టించి పత్తి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నా దిగుబడి రాకపోవడం పట్ల రైతులు మదన పడుతున్నారు. ఇటు వాతావరణ ప్రభావమో లేక నకిలీ విత్తనాల వల్ల ఇలా జరిగిందో తెలియక సతమతమవుతున్నారు. అయితే తామంతా లైసెన్స్ కలిగి షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేశామంటూ రైతులు చెబుతున్నారు.

దిగుబడి తగ్గిన పత్తి పంట

### ధర లేక దిగుబడి తగ్గి..

ఈ ఏడాది పత్తి పంట దిగుబడి అంతంత మాత్రంగానే ఉండడంతో పాటు ధర కూడా దిగజారడంతో రైతులు మదన పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తీరే పరిస్థితులు లేవంటూ ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు రూ. 30 నుంచి రూ. 45 వేలు దాకా పెట్టుబడులు పెట్టడంతో మూడు క్వింటాళ్లు కావడంతో క్వింటా రూ. 7 వేలు చొప్పున రూ. 21 వేలు మాత్రమే దిగుబడి వచ్చిందంటూ కటకానివానిపల్లి రైతు వెంకటేశ్వర్లు తెలిపాడు. ఈ ఏడాది పెట్టుబడులు కూడా తీరేలా లేదని రామచంద్రకోటకు చెందిన రైతు కోటయ్య చెప్పాడు. వరుసగా రెండు సంవత్సరాల నుంచి పంటలు వేయడం, నష్టపోవడం జరుగుతుందని చిన్నగుడిపాడుకు చెందిన వెంకటేశ్వర్లు అనే రైతు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పొలాలను బీళ్లుగా పెట్టి పల్నాడుకు వలస పోక తప్పదని దోర్నాలకు చెందిన శేషయ్య అనే రైతు చెప్పాడు. నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.